# పథకం

"నాపేరు ఉష అండీ. నేను బి.ఏ. చదివాను. మీ బ్యాంక్ 'సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్'లో రుణాలిస్తున్నదని తెలిసి అప్లై చేయడానికొచ్చాను" అంది ఉష గబగబా.

ఆ సంస్థ పెళ్ళ బ్రాంచి మేనేజరు ఆదరంగా ఉష వైపు చూసి చిరునవ్వుతో చెప్పాడు. "మంచిదమ్మా! మీలాంటి వాళ్ళందరూ గవర్నమెంట్ ఉద్యోగాల కోసం చూడకుండా ఇలా ఏదయినా పెట్టుకుని మీ తిండికి మీరు సంపాదించుకొంటే, ఈ దేశం కచ్చితంగా బాగుపడుతుందమ్మాయ్!...... ఇంతకీ ఏం పెడదామనుకొంటున్నావు? పెట్టుబడి ఎంత? వర్కింగ్ కాపిటల్ ఎంత?" అంటూ చేతిలోని అప్లికేషన్ తీసుకొన్నాడు.

"ఇనీషియల్ కాపిటల్ పాతిక వేలండి. వర్కింగ్ కాపిటల్ సంవత్సరానికి రెండు వేలండి!"

"ఆహా! ఇంతకీ ఏం పెడదామనుకొంటున్నావు?"




"నేనేం పెట్టనండి. ఆ డబ్బు పెట్టి ఓ క్లార్కుని పెళ్ళి చేసుకుంటా."

"ఆ! అయ్యో! కట్నాలకి రుణాలివ్వదమ్మా ఈ బ్యాంక్. గవర్నమెంట్ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా నీ బతుకు నువ్వు బతకడానికి లోన్ ఇస్తుంది. అంతే!"

"అవునండి! నేవింక గవర్నమెంట్ ఉద్యోగం అడగనండి......"

"అంతే కాదమ్మా... నువ్వేదయినా దేశం కోసం ఉత్పత్తి చేయాలి. లేకపోతే లోన్ ఇవ్వకూడదు."

"దానికేం ముందండీ? ఇప్పుడు నలుగురయిదుగురు వద్దంటున్నారు కానీ, ఆ మాత్రం దేశం కోసం పిల్లల్ని ఉత్పత్తి చేయగలనండి... ఇది ప్రొడక్షన్ ఓరియంటెడ్ కదా? లోన్ ఇప్పించండి సార్!"

"అలా కుదరదమ్మా... అయినా ఈ వర్కింగ్ కాపిటల్ ఎందుకంట?"

"ఆ మాత్రం తెలీదండీ? పండగలకీ, పబ్బాలకీ కానుకలూ గట్రా ఇవ్వద్దా? అలా ఇస్తుంటేనే కదా నాలుగు కాలాల పాటూ తిండి దొరికేదక్కడ?... ఎలాగయినా రుణం ఇప్పించండి సార్!"

ఆ ఆడపిల్లల తండ్రికి ఎలా కాదనాలో తెలియక నోరు వెళ్లబెట్టుకొని కూర్చున్నాడు ఆ అప్లికేషన్ చేత్తో పట్టుకొని.

—సోమశేఖర్

అట్లాంటి దేం కలగ డంలేదే...' అనుకొని, ఇంకా ముందుకు కదిలాడు. మెల్లిగా పమిట జార్చాడు. హేమ చేతులు అడ్డం పెట్టుకొంది. కళ్ళతో లైటు చూపింది. కళ్ళతోనే 'కాస్సేపాగి' అంటూ ఆమె జాకెట్టు తీశాడు. బ్రా ఊడదీశాడు.

అంతే!

రాజు... మనస్సంతా ఒక్కసారిగా షాక్ తిన్నది. అతనికి ఆడవాళ్ళ అందంపై చాలా ప్రత్యేకమైన అభిప్రాయాలు అతని మనస్సు పొరల్లో వున్నాయి.

ఒయినప్పటికీ -

పాపం!

హేమకు తగినంతగా ఆమె పర్సనాలిటీకి తగినంతగా ఆమె వక్షో సంపద లేదు — మిగిలిన సంపద వలే...

రాజు!

రాజు మొఖం చిన్నబోయింది. అయినా, హేమకు తెలియకుండా కవర్ చేశాడు. కానీ హేమ అతన్ని అప్పుడే అబ్జర్వ్ చేసేసింది. తనకు తెలుసు తన సంపద. దీన్ని గురించి ఆమె లోగడ ఆలోచించకపోలేదు. దీనికోసం ప్రత్యేకమైన వ్యాయామం, హోర్మోన్లు వాడింది కూడా. కానీ అత్యధిక ఎదుగుబడి కాలేదు. డాక్టర్లు ఇంకా ఎక్కువ వాడరాదన్నారు. అయినా సుఖ సంసారానికీ, వక్షోజ సంపదకూ సంబంధం లేదని వక్కాణించారు. దాంతో హేమ సంతృప్తిపడింది.

కానీ, ఈ రోజు రాజు మొఖంలోని చిన్నబోయిన చిచిక ఆమె మనస్సును ఆందోళనకు గురిచేసింది.

ఇక రాజు... లైటు తీసేశాడు...

ఇద్దరూ ప్రక్కన చేరారు. ఇద్దరూ — నగ్నరూపం పొందారు. హోరాహోరీగా తెచ్చుకున్న ఉత్సాహంతో పోరాటం సరిపారు.

ఫలితం శూన్యం...

రాజు...

రాజు...

రాజు బాగాలేదు. ఎందుకో అతని మనస్సు ఉత్సాహం చూపడంలేదు. హేమ అద్భుతమైన పోరాటం చూపినా రాజులో... వెలితి వెలితి...

అతను...

ఫెయిలయ్యాడు. ఉద్రేకం లేదు. హేమను... హేమను... ఒంటరిదాన్ని చేసి... అవమానంతో పక్కకి తిరిగి పడుకున్నాడు.

హేమకు ఇదంతా అయోమయమయింది.

ఏం జరిగిందీ అర్థమయ్యేసరికి ఆరడుగుల రాజా — ఆర్నెల్ల పాపాయిలా కన్పడ్డాడు.

ఇప్పుడేం చేయాలి?

తనేం చేయాలి?

తనవారికేం చెప్పాలి?

తన జీవిత మేమిటిప్పుడు?

చదువుకున్న అమ్మాయి కాబట్టి, ఏడుపు వచ్చినా దిగ మింగుకుని 'చూద్దాం — ఏమౌతుందో... అని అలాగే నిస్పృహతో అతని పక్కనే పడుకుంది అతని పైన చెయ్యి వేసి. ఆ చెయ్యి అతనికి పాములా వున్నది. అతను ఆమెకు చల్లగా, మందుమనిషిలా వున్నాడు.

తెల్లారింది — బతుకుకోసం.

మూడు రాత్రులు ఇంతే!

హేమ ఇక సహించలేకపోయింది.

"ఏమిటిదంతా! మొదటి రోజు తమాషా చేస్తున్నావనుకున్నాను. రెండవ రోజు పరీక్ష ఏమన్నానేమో అనుకున్నాను. కానీ... కానీ... మీరు... మీరు... నిజంగా... ఏమీ..."

రాజు మొఖం పాలిపోయింది. అలాగే చూస్తూ "సారీ హేమా! నాకింత వరకు ఏ అమ్మాయితో పరిచయం లేదు. ఇలాంటి పనీ లేదు. నేను మొగవాడినే... నాలో స్పందనలున్నాయి. కోరికలున్నాయి. ఆవేశముంది. మరి... మరి... ఎందుకు ఇలా ఫెయిల్ అవుతున్నానో తెలియడంలేదు. నిజం నన్ను నమ్ము హేమా! నీ జీవితం నాశనం చేయాలని నాకు లేదు. ఈ పరిస్థితి నాకే కొత్తగా వున్నది. నేనేం చేయాలో నాకే తోచడంలేదు. నేను మొఖాన్ని ఎలా ఎత్తుకుని తిరగాలో తెలియడం లేదు. నా స్నేహితులందరూ తమ తమ ప్రతాపాలు చూపిస్తుంటే — నేను ఇలా... ఇలా... చపోవలసిందేనా? ఏమిటి... నా బతుకు — నీ బతుకూ ఏం కావలసి వున్నది?" అని అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

అతని ప్రతిమాట హేమ విన్నది. హేమకు గర్వం కలిగింది. 'అతను నిజంగా అమాయకుడు. ఇతన్ని... ఏదో... ఏదో... ఫీలవుతున్నాడు.

'ఎందుకో ప్రతిస్పందన లేక బాధపడుతున్నాడు అనుకుని జాగ్రత్తగా ప్రతి నిమిషమూ — ప్రతి సెకండూ పెళ్ళయిన నాటినుంచి అతను పక్క నున్న ప్రతి సన్నివేశమూ రికలక్టు చేసుకోసాగింది.

అంతే!

ఆమె మనస్సు ఒక్కచోట ఆగింది.

అంతే!

సొల్యూషన్ దొరికింది. గట్టిగా నవ్వి "రాజా రేపు మనం డాక్టరు దగ్గరకు వెళ్తున్నాం. ఇది ఎవ్వరికీ చెప్పనవసరం లేదు. మన ఇద్దరిలోనే వుంటుంది. మన జీవితాలు మనమే బాగుచేసుకుందాం!" అంది.

రాజు అయోమయంగా చూశాడు హేమను.

మానసిక నిపుణులు డాక్టర్ ప్రసాద్ హేమను, రాజును ఆహ్వానించాడు. ఇద్దర్నీ పలకరించాడు. తిర్గి ఇద్దర్నీ విడివిడిగా పరీక్షించాడు, ప్రశ్నించాడు.

ఇద్దర్నీ కొన్ని పరీక్షలు చేయించాడు. దానికి కావలసిన రక్తమూ, వీర్యమూ తీసుకున్నాడు.

మూడు రోజుల తర్వాత రమ్మనమన్నాడు. ఈలోగా రాజు, హేమల పూర్తి మానసిక శారీరక విశ్లేషణ, వారి అలవాట్లు, వారి హావభావాలు, చివరికి హేమ చెప్పిన సంశయం — రాజు పూర్వపు సెక్సు ఆలోచనలూ అన్నీ... అన్నీ... స్టడీ చేశాడు.

చివరకు చిరునవ్వు నవ్వుకున్నాడు.

** ** **

మూడు రోజుల తర్వాత రాజు, హేమ వచ్చారు.